ప్రకాశం జిల్లా తేది:29.05.2024

**ఎన్నికలు కౌంటింగ్ నేపథ్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో అవగాహన సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

**కౌంటింగ్ అనంతరం గొడవలు, అల్లర్లు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీ గారు**

త్వరలో సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ నేపథ్యంలో కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో జిల్లా ఎస్పీ గారు బుధవారం కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చిన దాని స్వాగతించాలని, రాజకీయ పార్టీలు గెలుపోటములను సమానంగా చూడాలని, ఎన్నికల తర్వాత గానీ, కౌంటింగ్ తర్వాత గాని, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా మెలగాలని, ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అన్నారు.

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించిన, ఎవరి చర్యలపైనైనా అనుమానం వచ్చిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా అలాంటి వ్యక్తులను బైండోవర్ చేసామని, వారిలో ఎవరైనా బైండవర్ నియమాలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు మరియు ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల నుండి 2 లక్షల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు.

వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా గ్రూప్స్ లో ఫేక్ ఫోటోలు, వీడియోలు, కుల, మత, రాజకీయ పార్టీలను రెచ్చగొట్టేలా పోస్టు పెట్టడం, అవాస్తవ సమాచారం షేర్ షేర్ చేయకుండా గ్రూప్ అడ్మిన్ ముందస్తు చర్యలు తీసుకోవాలని, లేని యెడల పోస్ట్ చేసిన వారిపై అలాగే గ్రూప్ అడ్మిన్ పై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కౌంటింగ్ రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరైనా విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేయుటకు సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదని, పెట్రోల్ బంకు ఓనర్లకు నోటీసులు జారీ చేయటం జరిగిందని, వాహనదారులు, వినియోగదారులకు ఎట్టి పరిస్థితుల్లో బాటిల్స్ పెట్రోల్ పోయవద్దని సూచించారు. ఎవరైనా లూస్ పెట్రోలు బాటిల్స్ లో నిలువు చేసిన, అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించారు మరియు అదే విధమైన సంయమనం, సహకారం ఎగ్జిట్ పోల్స్ మరియు ఎన్నికల ఫలితాల రోజులలో కూడా పాటించాలని తెలియజేశారు. గ్రామాల్లో ఎవరైనా క్రొత్త/అనుమానాస్పదంగా వ్యక్తుల గురించి, మరియు ఎక్కడైనా ఏదైనా  సంఘటన జరిగే అవకాశం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

ఈ సమావేశంలో కనిగిరి డిఎస్పీ రామరాజు, కనిగిరి సీఐ వెంకటేశ్వరరావు, పామూరు సీఐ రామ్ నాయక్, కనిగిరి సబ్ డివిజన్ ఎస్సైలు త్యాగరాజు, శివనాగరాజు, రమేష్ బాబు, శివ, ప్రేమకుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






